# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 10 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు కలెక్టర్లతో సీఎం సమావేశం

### రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై చర్చ

**హైదరాబాద్, జనవరి 9:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని పేదలకు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుతోపాటు రాష్ట్రంలో అమలవుతున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించనున్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎం భావిస్తు న్నారు. ఈ క్రమంలో జిల్లాల్లో ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై కలెక్టర్లతో చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో విజయానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది.



# ఏసీబీ ఆఫీసులో 7 గంటలు

## ఫార్ములా ఈ-కారు రేసు, హెచ్‌ఎండీఏ నిధులపై కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం

### ప్రతి ప్రశ్నకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే చేశానంటూ జవాబులు?

### కేటీఆర్ వెంట లాయర్ రామచంద్రరావు

### సంక్రాంతి తర్వాత మళ్లీ పిలిచే అవకాశం

**హైదరాబాద్, జనవరి 7:** ఫార్ములా ఈ-రేసు కేసులో రూ.55 కోట్ల హెచ్‌ఎండీఏ నిధుల దుర్వినియోగంపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును గురువారం విచారించింది. ఈ వ్యవహారంలో రూపాయి అనివీ నితి కూడా జరగలేదని కేటీఆర్ చెప్పినట్లు తెలిసింది. అంతేకాకుండా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై ప్రశ్నించే హక్కు ఏసీబీకి ఉండదని అధికారులతో చెప్పడం గమనా ర్హం. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఈ-రేసును తీసుకొచ్చినట్లు ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఫార్ములా ఈ-కార్ రేసు హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచన ఎవరిది? హెచ్‌ఎండీఏ నుంచి ఎందుకు నగదు బదిలీ చేశారు? దీనికి ఆర్‌బీఐ అనుమతి తీసుకున్నారా? కేబినెట్ అప్రూవల్ ఉందా? ఇంతపెద్ద మొత్తం చెలిస్తున్నప్పుడు ఆర్థిక శాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? విదేశీ కంపెనీకి నిధులను చెల్లించి.. మీరు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారనే విషయం మీకు తెలుసా? సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్లపై మీ అభిప్రాయం ఏంటి? ఇలా 5 ప్రధాన ప్రశ్నలు, పదుల సంఖ్యలో అనుబంధ ప్రశ్నలతో కేటీఆర్‌ను అధికారులు ఉక్కిరి బిక్కిరి చేశారు. తనను మొత్తం 82 ప్రశ్నలను అడిగారని కేటీఆర్ విచారణ అనంతరం చెప్పారు. కానీ అన్ని ప్రశ్నలు అడగకపోవచ్చని తెలుస్తోంది. 35 నుచి 40 ప్రశ్నలు అడిగినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వీటిలో మెజార్టీ ప్రశ్నలకు ముక్తసరిగా కేటీఆర్ సమాధానం చెప్పినట్లు సమాచారం. అలాగే, అవినీతి మీద ఏసీబీ అధికారుల ప్రశ్నలు అడిగినప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్న పదాన్ని కేటీఆర్ పదేపదే వాడినట్లు తెలుస్తోంది. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రుతిరాజ్, అడిషనల్ ఎస్పీ శివరామ్ శర్మ, డీఎస్పీ మాజీద్ ఖాన్ కేటీఆర్‌ను విచారించారు. కోర్టు అనుమతితో కేటీఆర్ తన లాయర్ రామచంద్రరావుతో కలిసి ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. అయితే రామచంద్రరావును లైబ్రెరీలో కూర్చొబెట్టిన ఏసీబీ అధికారులు.. ఆయనకు కనబడేలా దూరంగా విచారించారు. కేటీఆర్‌ను సంక్రాంతి తర్వాత మరోసారి ఏసీబీ పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### హెచ్‌ఎండీఏ నిధులను ఎలా మళ్లిస్తారు?

ఏసీబీ అధికారులు మొదట కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఫార్ములా ఈ కేసులో 13(1)ఏ, 13(2) పీసీయాక్ట్, 409, - మిగతా 2వ పేజీలో

# భూభారతికి రాజముద్ర

## బిల్లుకు గవర్నర్ ఆమోదం


### వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం

### ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ అధికారిని నియమిస్తాం

### గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలు

### ధరణి పోర్టల్‌తో రాష్ట్రంలో భూ సమస్యలేని గ్రామం లేదు

### రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




**హైదరాబాద్, జనవరి 9:** భూభారతి చట్టం-2025కి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. వెనువెంటనే ప్రభు త్వం గెజిట్ విడుదల చేసింది. దీంతో ఈ చట్టాన్ని తొందర్లోనే అమల్లోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు రాష్ట రెవెన్యూ, హౌ సింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూ పొందించామని, ఈ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్, సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, సిబ్బందితో పాటు చట్టం తీసుకురావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని మంత్రి పొంగులేటికి గురువారం సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రెవెన్యూ చట్టం-2020 వల్ల తెలంగా ణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా, విధివిధా నాలను రూపొందించలేదన్నారు. ధరణి చట్టం వల్ల తెలంగాణలో భూ సమస్యలేని గ్రామం లేదని, గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్థం కోసం, ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసిందిన మంత్రి పొంగులేటి మండిపడ్డారు. గతంలో కొందరి గుప్పిట్లో.. కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను.. ఇప్పుడు గ్రామస్థాయి వరకు అందించడానికి తమ - మిగతా 2వ పేజీలో



# నాలుగైదు ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగిన్రు..

### నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు వస్తా.. లైడిటెక్టర్ పెట్టు

### ఓపెన్ లైవ్ పెట్టుకుందాం..

### ఎవరు దొంగో.. ఎవరు దొరో ప్రజలే చూస్తరు

### కేసు లేదు పీసు లేదు.. ఇదో లొట్టపీసు కేసు

### విచారణకు ఎన్ని సార్లు పిలిచినా వెళ్తా..

### భయపడే ప్రసక్తే లేదు.. కోర్టుల్లో తేల్చుకుంటాం

### ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 9:** ఇది ముమ్మాటికీ లొట్టపీసు కేసే.. ఆయన లొట్టపీసు ముఖ్యమంత్రేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్ని అక్ర మ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజల సంక్షేమం గురించి కేసీఆర్ - మిగతా 2వ పేజీలో

## గ్రామ పంచాయతీ ఉద్యోగులకు

# నెలనెలా జీతాలు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

### గ్రామీణ ఉపాధి హామీ పనుల బిల్లులు వెంటనే చెల్లించాలని ఆదేశం



**హైదరాబాద్, జనవరి 9:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వం ఉద్యోగుల తరహాలో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులందరికీ జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా.. స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల అధికారుల ను ముఖ్యమంత్రి సూచించారు. గ్రీన్ చానెల్‌లో వీరికి జీతాలు చెల్లించాలని స్పష్టంగా చెప్పారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92351 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, - మిగతా 2వ పేజీలో



# ప్రాజెక్టు జీవో ఇచ్చిందే కాంగ్రెస్

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### ఉమ్మడి పాలమూర్ జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలోనే

### వ్యవసాయేతర భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నాం

**వనపర్తి, జనవరి 9:** ఉమ్మడి పాలమూర్ జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను జూరాల, కోయిల్ సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే నిర్మించ డం జరిగిందని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీటిని అందిస్తున్నామని చివరికి పాలమూ రు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం జిఓ ఇచ్చింది కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 10 జనవరి, 2025

# భూభారతికి రాజముద్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాలలో రెవెన్యూ పాలనను అందించడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇందుకు సంబంధించిన కసరత్తు కూడా కొలిక్కివచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆలోచనలకు అను గుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, అందుకు రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉం టాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.

# గ్రామ పంచాయతీ ఉద్యోగులకు నెలనెలా జీతాలు

(మొదటి పేజీ తరువాయి)

వీరికి ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలుగా చెల్లించాల్సి ఉం టుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బిల్లులను తొందరగా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని, వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదలయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాబట్టుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేళకాని వేళలో సినిమా ప్రదర్శనా?

**16 ఏళ్లలోపు పిల్లల పరిస్థితి ఏమిటి?**

**15 నిమిషాల వ్యవధిలో జనాన్ని ఎలా నియంత్రిస్తారు?**

**'గేమ్ చేంజర్'పై పిటిషన్లు.. హైకోర్టు ప్రశ్నలు.. నేడూ విచారణ**



**హైదరాబాద్, జనవరి 9:** వేళకాని వేళలో అత్యంత ప్రజాదరణ కలిగిన సినిమాల ప్రదర్శనకు అనుమతివ్వడం ఎందుకని హైకోర్టు ప్రశ్నించింది. "తెల్లవారుజామున 4 గంటలకు ప్రదర్శించే సినిమాలకు వెళ్లే 16 ఏళ్లలోపు పిల్లల పరిస్థితి ఏమిటి? వారి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడటం ఎంతవరకు సమంజసం?" అని నిలదీసింది. 16 ఏళ్ల లోపు పిల్లలను రాత్రివేళ సినిమాలకు రానివ్వకుండా అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. "రాత్రి సమయాల్లో భారీగా వచ్చే జనాలను అదుపు చేయడం ఎవరి బాధ్యత? పోలీసులపై ఇది అదనపు భారం కాదా?" అని ప్రశ్నించింది. ఒక షోకు మరో షోకు మధ్య 15 నిమిషాల వ్యవధి మాత్రమే ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 15 నిమిషాల వ్యవధిలో వందల మంది వాహనాలను తీసుకుని వెళ్లడం, వందల వాహనాలను పార్కింగ్ చేయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించింది. ప్రస్తుత పిటిషన్‌లకు ప్రజాప్రయోజన వ్యాజ్య స్వభావం ఉందని, అదనపు షోలు, బెనిఫిట్ షోలు, రేట్లపెంపుపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని పేర్కొంటూనే గేమ్ ఛేంజర్ సినిమాకు అదనపు షోల ప్రదర్శనకు, టికెట్ల రేట్ల పెంపునకు అనుమతిస్తూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీచేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్‌ల తరపు న్యాయవాదులు మామిండ్ల మహేశ్, విజయ్‌గోపాల్ తదితరులు వాదిస్తూ తెలంగాణ సినిమా రెగ్యులేషన్ రూల్స్, జీవో 120కి విరుద్ధంగా తెల్లవారుజామున 4 గంటల షోకు అనుమతించడం, లైసెన్సింగ్ అథారిటీలు కాకుండా హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీచేయడం, టికెట్ల రేట్ల పెంపునకు అంగీకరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుష్ప-2 సినిమా ప్రదర్శన సంఘటనలను ప్రస్తావించారు. షోల ప్రదర్శన మధ్య వ్యవధి లేకపోవడం వల్ల భారీగా వచ్చే జనాలను అదుపు చేయడం కష్టంగా మారుతుందని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పలు ప్రశ్నలు వేసింది. తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# ఆరోగ్యశ్రీ, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయండి

**సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ**



**హైదరాబాద్, జనవరి 9:** ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు తక్షణం విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉందని, ఇది ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది పేద ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అంటూ రేవంత్‌కు గురువారం బండి లేఖ రాశారు. 'ఆరోగ్యశ్రీ' పథకం అమలులో సీఎం అనుసరిస్తున్న తీరు 'నోటితో పొగిడి.. నొసటితో వెక్కిరించినట్లుగా' ఉందని, ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్యసేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించి, ఆచరణలో మాత్రం అసలు బిల్లులే చెల్లించకుండా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులను ఇబ్బంది పెడుతున్నారని లేఖలో విమర్శించారు. "మీ ఏడాది పాలనలో దాదాపు రూ.1000 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు నెట్‌వర్క్ ఆస్పత్రులు చెబుతున్నాయి. ఫీజు రీయిబర్స్‌మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నట్లు కనిపిస్తోంది. దాదాపు రూ.7వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేయాలి" అని లేఖలో బండి పేర్కొన్నారు.

**ఉచిత సర్జరీ క్యాంప్ అభినందనీయం**

సేవా భారతి, లయన్స్ క్లబ్ గ్రీన్ ల్యాండ్స్, మెర్సీ మిషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 30 వరకు మల్లేపల్లి సీతారాంబాగ్ ప్రాంతంలోని డాక్టర్ ఈశ్వర్ చంద్ర ఆస్పత్రిలో ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ నిర్వహిస్తుండటం అభినందనీయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కాగా, ఈ మెగా క్యాంప్‌లో పాల్గొనాలనుకునే వారు 9848241640, 9908630301 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

# నాలుగైదు ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగిన్రు..

(మొదటి పేజీ తరువాయి)

సైనికుడిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తాను మాట్లాడుతూనే ఉంటానని చెప్పారు. గురువారం ఫార్ములా ఈ-రేస్ కేసు విషయంలో ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు చేరుకొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.. తనకోసం ఉదయం నుంచి సంఘీభావంగా నిలిచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని సార్లు విచారణకు పిలిచినా తాను వెళ్తానన్నారు. గత 10 సంవత్సరాలుగా అత్యంత నిబద్ధతతో, అవినీతి రహిత మంత్రిగా తన బాధ్యతలు నిర్వహించినట్లు ఏసీబీకి తాను చెప్పినట్లు తెలిపారు. ప్రశ్నలు అడిగే విషయంలో వారు కూడా ఇబ్బంది పడ్డారని, ఎందుకంటే కేసులో ఎలాంటి అవినీతి లేదన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడి తెచ్చిన ఫార్ములా ఈ-రేసు హైదరాబాద్ నగరంలో ఉండాలన్న ఉద్దేశంతో రేసును కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పానన్నారు. కేవలం హైదరాబాద్ నగర ప్రతిష్ట కోసం, తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు తయారీకి కేంద్రంగా మార్చాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని వారితో చెప్పినట్లు తెలిపారు. సీఎం రాసిచ్చిన నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా.. అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారన్నారు. ఏసీబీ అధికారులు 82 ప్రశ్నలు అడిగా రని, కాకపోతే పాడిందే పాటరా.. అన్నట్లు అడిగిం దే అడుగుడు.. తప్ప కొత్త విషయం లేదన్నారు. రేవంత్ బలవం తంగా కేసు పెట్టించాడని వాళ్లకు అర్థమైందని, ఎందుకంటే కేసులో విషయం లేదని పేర్కొన్నారు.

**అవసరమైతే చస్తా.. లుచ్చా పనులు చేయ**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ విచారణకు హాజరయ్యేముందు బంజారాహి ల్స్ నందినగర్‌లోని నివాసంలో మీడియాతో మాట్లాడారు.. తాను అరపైసా అవినీతికి పాల్పడలేదని, ఏదో రకంగా బురదజల్లి తాత్కాలిక ప్రయోజనం పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. అవసరమైతే చస్తా తప్ప.. లుచ్చా పనులు చేయనని తెలిపారు.

**ఆరున్నర గంటల పాటు విచారణ..**

ఏసీబీ ఆఫీస్‌లో కేటీఆర్ విచారణ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. తన లాయర్ రామచంద్ర రావుతో కలిసి కేటీఆర్ విచారణకు హాజరయ్యారు.

**సీఎం కేటీఆర్.. సీఎం కేటీఆర్..**

ఏసీబీ విచారణ ముగించుకుని తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆయనకు సంఘీభా వం పలుకడానికి కార్యకర్తలు భారీగా తరలిరావడంతో తెలంగాణ భవన్ ప్రాంగణం కిటకిటలాడింది. కేటీఆర్‌ను భుజాలపై ఎక్కించుకుని మోసుకుంటూ లోపలి వరకూ తీసుకెళ్లారు. కేటీఆర్ వారిస్తున్నా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి భుజా లపై మోశారు. కార్యకర్తలు సీఎం.. సీఎం అంటూ నినాదాలు హోరెత్తించారు. అక్కడి నుంచి ఇంటికి చేరుకున్న కేటీఆర్‌కు సోదరి కవిత, భార్య శైలిమా బొట్టు పెట్టి హారతిచ్చి దిష్టి తీశారు.

**న్యాయస్థానాలపై నమ్మకం ఉంది..**

సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రశ్నలు పట్టుకొని మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. అవినీతి లేని కేసులో అవినీతి గురించి అడిగే ప్రశ్న ఎక్కడిదని, ఆ ఫైల్ ఎక్కడ పోయింది.. ఈ ఫైల్ ఎక్కడ పోయిందని అధికారులు తనను అడిగారన్నారు. ఫార్ములా ఈ-రేస్ ఈవెంట్‌ని హైద రాబాద్‌లో నిర్వహించాలని, కష్టపడి తొలిసారి భారత్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు. న్యాయస్థానాలు, కోర్టులపై నమ్మకం ఉందని.. తప్పకుండా సహకరిస్తామన్నారు. "ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను పెట్టాలన్న కమిట్మెంట్ తమది.. తమ నాయకుడు కేసీఆర్"ది అన్నారు. రూ.50 లక్షల నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగలం తాము కాదని, తమకు భయం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. 'సంవత్సరం తర్వాత కూడా నిన్ను ప్రజలు గుర్తుపట్టకపోతే మేమేమి చేయాలి.. కనకపు సింహాసనమున శునకమును కూర్చుండ పెట్టినట్టు ఉన్నది తెలంగాణలో పరిస్థితి' అం టూ విమర్శించారు. ఈ ఏడాదంతా ప్రజల సమస్యల గురించే మాట్లాడుతామన్నారు. ఎగ్గొట్టిన రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్ గురించి, ఇస్తానని చెప్పి మోసం చేసిన మహాలక్ష్మి రూ. 2,500, 2 లక్షల ఉద్యోగాల గురిం చి మాట్లాడుతామని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పు డూ ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు.

**నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పెట్టు..**

ఫార్ములా ఈకార్ రేసింగ్ వ్యవహారంలో చర్చించేందుకు నీకు దమ్ముంటే లైడిటెక్టర్ పరీ క్ష పెట్టు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవా ల విసిరారు. ఏసీబీ ఆఫీస్ నుంచి తెలంగాణ భవన్‌కు చేరుకున్నాక కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.."పచ్చ కామెర్ల వాడికి లోకమం తా పచ్చగానే కనపడ్డట్టు..రేవంత్ రెడ్డి లాంటి దొంగకు అన్నింట్లో కూడా దొంగతనం జరుగుతది.. అన్నింట్లో పైసలు తింటారనే దిక్కుమాలి న ఆలోచన ఉండొచ్చు కానీ.. నేను ఒక్క పైసా అవినీతి చేయలేదు.. రేవంత్ రెడ్డి గారు మీరు రేపు రండి.. లేదంటే మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు రమ్మంటే వస్తా.. ఇద్దరం కూర్చుందాం.. నువ్వు లైడిటెక్టర్ పెట్టు.. ఓపెన్ కెమెరాలు పెట్టుండ్రి.. నేను మాట్లాడుతా.. నువ్వు మాట్లాడు.. ఎవడు దొంగనో.. ఎవడు దొరనో.. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు చూస్తరు.. తేల్చుకుందాం.. పాపం అధికారులను చంపుడు.. వాళ్లను సతాయించుడు ఎందుకు.." అని స్పష్టం చేశారు.

# ఏసీబీ ఆఫీసులో 7 గంటలు

(మొదటి పేజీ తరువాయి)

120బీ సెక్షన్ల కింద మోపిన అభియోగాలను మీరు ఒప్పుకొంటారా? అని ఏసీబీ అధికారులు అడగ్గా.. ఈ వ్యవహారంలో తాను అవినీతికి పాల్పడలేదని కేటీఆర్ చెప్పినట్లు తెలిసింది. ఆ తర్వాత తాము తయారుచేసుకున్న ప్రశ్నావళి ఆధారంగా అధికారులు కేటీఆర్‌ను విచారించారు. 'వాస్తవానికి ఈ రేసు ఒప్పందం తెలంగాణ ఎంఏయూడీ, ఫార్ములా ఈ ఆపరేషన్(ఎఫ్ఈఓ), గ్రీన్‌కో కంపెనీల మధ్య జరిగింది. ఒప్పందం ప్రకారం ఈ మూడింటి మధ్య లావాదేవీలు జరగాలి. కానీ ఈ ఒప్పందంలో లేని హెచ్ఎండీఏ నుంచి నిధులను ఎలా చెల్లిస్తారు? క్యాబినెట్ అనుమతి లేకుండా, ఆర్థిక శాఖ అప్రూవల్ లేకుండా హెచ్ఎండీఏ నిధులను తరలించడం నేరం కాదా? ఇది తప్పు అని మీకు తెలియదా? ఒకవైపు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా.. మరోవైపు అటు క్యాబినెట్, ఇటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఏకపక్షంగా ఎవరి ప్రయోజనం కోసం ఇష్టానుసారంగా హడావుడిగా డబ్బులు చెల్లించడం చెల్లించారు?' అని ఏసీబీ అధికారులు అడిగినట్లు సమాచారం. అత్యవసర పరిస్థితుల్లో తాను డబ్బులు చెల్లించమని అధికారులను ఆదేశించినట్లు కేటీఆర్ ఒప్పుకున్నట్లు తెలిసింది.

**రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు ఏవీ?**

2022లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్ వల్ల రాష్ట్రానికి రూ.700కోట్లు పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ మీడియా సమావేశంలో అన్న మాటల అధారంగా కూడా ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. పెట్టుబడులు ఎక్కడ వచ్చాయి?, రాష్ట్రంలో నిర్వహించిన రేసు విజయవంతమైతే ఇన్వెస్టర్లు ఎందుకు ముందుకు రాలే దు?, ప్రభుత్వం ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులు ప్రశ్నలు సంధించారు. దీని కేటీఆర్ ముక్తసరిగా సమాధానం చెప్పినట్లు సమాచారం.

**10.30 గంటలకు మొదలై.. 5.15 ముగిసి..**

కేటీఆర్ ఉదయం 10గంటలకు నందినగర్‌లోని తన నివాసం నుంచి ఏసీబీ ఆఫీస్‌కు బయలుదేరారు. 10.30 గంటలకు ఏసీబీ అధికారులు విచారణ ప్రారంభించారు. మధ్యమధ్యలో పలుమార్లు టీ బ్రేక్ ఇచ్చారు. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కేటీఆర్‌కు లంచ్ బ్రేక్ ఇచ్చారు. 2 గంటలకు తిరిగి విచారణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. కేటీఆర్ విచారణను ఆసాంతం ఆడియో, వీడియో రూపంలో అధికారులు రికార్డు చేశారు. ఇటీవల లగచర్ల విచారణ సమయంలో పట్నం నరేందర్ రెడ్డి చెప్పని కొన్ని అంశాలను కూడా పోలీసులు స్టేట్‌మెంట్‌లో రాశారని బీఆర్ఎస్ ఆరోపించిన నేపథ్యంలో అధికారులు ఈ జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది.

**మెలికపెట్టిన ఏసీబీ అధికారులు.. ఖంగుతున్న కేటీఆర్?**

డబ్బులు ఇక్కడి నుంచి పోయిన మాట వాస్తవం. ఆ నగదు ఎక్కడికి పోయిందో కూడా ప్రభుత్వానికి స్పష్టత ఉంది. అలాంటప్పుడు అవినీతికి ఆస్కారం ఎక్కడుంది' అని ఏసీబీ అధికారులను కేటీఆర్ ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికి పోయింది? అనేదానిపై అవగాహన ఉన్నదని, కాకుంటే అది నిబంధనలకు విరుద్ధంగా అక్రమమార్గంలో దారిమళ్లడం వల్లే తాము విచారిస్తున్నామని ఏసీబీ అధికారులు మెలికపెట్టడంతో కేటీఆర్ ఖంగుతున్నట్లు తెలిసింది. అలాగే, గ్రీన్‌కో కంపెనీకి నిధులు చెల్లించిన తర్వాత.. అదే సంస్థ నుంచి బీఆర్ఎస్‌కు బాండ్ల రూపంలో సొమ్ము రావడంపైగా ఏసీబీ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. దీనికి కేటీఆర్ సరిగా సమాధానం చెప్పలేదని సమాచారం. ఇలా పలు ప్రశ్నలతో కేటీఆర్ నుంచి ఏసీబీ అధికారులు సమాధానాలను రాబట్టి రికార్డు చేసినట్లు చేశారు.

**మీ వల్లే ఆర్‌బీఐ రూ.8 కోట్ల ఫైన్**

వాస్తవానికి ఎఫ్ఈఓకు హెచ్ఎండీఏ నుంచి బదిలీ అయినది రూ.46కోట్లు. అయితే కేటీఆర్ హడావుడిగా ఆర్బీఐ అనుమతి లేకుండా ఫౌండ్ల రూపంలో లండన్ కంపెనీ ఎఫ్ఈఓకు బదిలీ చేశారు. దీంతో హెచ్ఎండీఏకు ఆర్‌బీఐ రూ.9 కోట్ల ఫైన్ విధించింది. ఫలితంగా హెచ్ఎండీఏ నుంచి దుర్వినియోగమైన మొత్తం రూ.55 కోట్లకు చేరుకుంది. మీ అనాలోచిత ఆదేశాల వల్లే రూ.9 కోట్ల ఫైన్ పడింది. దీనిని మీరు బాధ్యత వహిస్తారా? అని ఏసీబీ అధికారులు అడగ్గా.. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాను హడావుడిగా నగదును బదిలీ చేయించినట్లు కేటీఆర్ సమాధానం చెప్పినట్లు సమాచారం.

# ప్రాజెక్టు జీవో ఇచ్చిందే కాంగ్రెస్


(మొదటి పేజీ తరువాయి)

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గ పరిధిలో రేవల్లి మండలం తలుపునూర్, గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామాల్లో నూతన సబ్ స్టేషన్, జిల్లా కేం ద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద వివిద మండలా లకు సం బందించిన 7 సబ్ స్టేషన్ నూతన నిర్మాణం కోసం వర్చువల్ పద్ధతినా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివ సేనా రెడ్డి, ఎంపీ మల్లు రవి, గద్వాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత, స్థానిక నాయకులతో కలిసి వేరువేరుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రం లోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తలు, రైతుల సమావేశానికి హాజరు అయ్యా రు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... వనపర్తి నియోజకవర్గం లో దాదాపు రూ 70 కోట్ల విలువ గల పనులను స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి పట్టుబట్టిమంజూరు చేయించుకుని అందులో 2 సబ్ స్టేషన్ ప్రారంభం తో పాటు అదనంగా 7 నూతన సబ్ స్టేషన్‌ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని ప్రజలంతా ఆత్మ గౌరవంతో బతకాలని ప్రజలంతా ఏకమై కొట్లాడి రాష్ట్రా న్ని సాధించుకున్నామని ఆనాడు తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ కు ఇబ్బందులు అవుతుందని తెలిసిన తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ధనిక రాష్ట్రముగా తెలంగాణ ను బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేతిలో ప్రజలు పెడితే గడిచిన 10 ఏండ్ల కాలంలో లక్షల కోట్ల రూపాయలను అప్పులు చేసి అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందన్నారు. అప్పుల కూపం లో తెలంగా ణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కు అప్పజెప్పితే ఒక వైపు గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలను కడుతూనే మరొక వైపు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రోజుకు 18 గంటలు కష్ట పడుతున్నామని ప్రజా పాలనను కొనసాగి స్తున్నామన్నారు. మొదటి దశలోనే 7600 కోట్లను రైతుబంధు పేరు మీద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రూ 2 లక్షల వరకు రుణ మాఫి చేస్తామని చెప్పడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారంగా రూ 2 లక్షల రుణమాఫీ చేయ డం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో రైతులకు లక్ష లోపు రుణ మాఫి చేయడానికి చేయలేక పొగా అరకొర చేయడం చేసారని అవి కూడా బ్యాంకుల మిత్తిలకు సరి పోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్టంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని కార్యకర్తలు ప్రజలకు వివరిం చాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల వద్దకు వెళ్ళిన పుడు రూ 2 లక్షల లోపు ఎవరికి అయిన కాలేదని చెప్పినట్లతే అలాంటి రైతు వివరాలు ఇవ్వండి వారికి కూ డా రుణ మాఫి చేసి తీరుతామని అయన సూచించారు. రైతు భరోసాను ఎలా ఇవ్వాలి అనే అంశంపై రాష్టంలోని అన్ని జిల్లాలు తిరిగి రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేసే సమయంలో పలు సూచనలు వచ్చాయని అందులో ప్రధానంగా 10 ఎకరాల లోపు ఉన్నవారికి, అదేవి ధంగా వ్యవసాయం చేయకుండా రాళ్లు రప్పలు ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని చెప్పడం జరిగింద ని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారంగా రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరానికి రూ 12 వేలు, దేశం లో ఎక్కడా లేని విధంగా రైతు కూలీలకు కూడా సంవ త్సరానికి రూ 12 వేలను ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ 12 వేలను ఈ నెల 26 వ తేదీ గణతంత్ర దినోత్సవం రోజున వారి ఖాతాలో జమ చేయడం జరు గుతుందన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు రైతు భరోసా పథకం పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఇన్ని ఎకరాలు అని ఏమి లేదని వ్యవసాయేతర భూము లకు రైతు భరోసాను అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదు అని కొంతమంది నాయకులు మాట్లాడారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత రైతులకు నాణ్యమై న విద్యుత్తును అందిస్తూ ఇప్పటికే రైతుల కోసం వారి పక్షాన ప్రభుత్వం నిలబడుతూ రూ 12 వేల కోట్లు చెల్లిస్తున్నామన్నారు.

# హరీశ్‌ను కస్టడీలో విచారించాలి

**పలుకుబడితో సాక్షులను బెదిరించగలరు**

**హైకోర్టుకు నివేదించిన పంజాగుట్ట పోలీసులు**



**హైదరాబాద్, జనవరి 9:** ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి అందిన ఫిర్యాదులో మాజీ మంత్రి హరీశ్‌రావును కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని పంజాగుట్ట పోలీసులు గురువా రం హైకోర్టుకు నివేదిం చారు. సొంత ప్రయోజనాలకు అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని యంత్రాం గాన్ని వినియోగించు కున్నట్టు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని తెలి పారు. ఫిర్యాదులోని ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నా యని, లోతైన విచారణ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. హరీశ్‌రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి జీ చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన పోలీసు కేసును కొట్టివేయాలని హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్‌లో ఏసీపీ కౌంటరు దాఖలు చేశారు. ఫిర్యాదులో తీవ్రమైన ఆరోపణలు ఉన్నందున లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని చెప్పారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రిగ్రా సాక్షులను బెదిరించగలరని, పోలీసులకు వాంగ్మూలం ఇవ్వకుండా నిరోధించగలరని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని పేర్కొ న్నారు. డిసెంబరు 1న కేసు నమోదు చేయ గా మూడు రోజులు కూడా కాకుండానే 4న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు.

# దేవాదాయ భూముల అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు

**జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్ హెచ్చరిక**

**100 కోట్ల విలువ చేసే 4.26 ఎకరాల భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం**



రంగారెడ్డి జిల్లా: రాజేంద్రనగర్ మండలం పరిధిలోని అత్తాపూర్ లో ఉన్న అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన 4.26 ఎకరాల భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా షెడ్లు, హోటల్లు,కారు షోరూమ్ లు, క్రికెట్ గ్రౌండ్, అక్రమ నిర్మాణాలు చేశారని ఫిర్యాదు రావడంతో గురువారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ,డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య జేసీబీ లతో అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు.

ఈ సందర్భంగా దేవాదాయ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన నాలుగు ఎకరాల భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు నకిలీ పత్రాలు సృష్టించి కోర్టులో నాట్ ఇంటర్ ఫియర్ ఆర్డర్లు తెచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టారని. దీనిలో భాగంగా కోర్టులో దేవాదాయ శాఖ తరఫున కేసు వేసి దానిపై భూమి దేవాదాయ శాఖకు చెందుతుందని ఆర్డర్ వచ్చిన తరుణంలో పై అధికారుల ఆదేశాలతో పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 100 కోట్ల విలువ చేసే 4.26 ఎకరాల భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగింది అని తెలిపారు.

## రాజేంద్రనగర్ బండ్లగూడలో కూలిన స్లాబ్ సెంట్రింగ్



ఒక్కసారిగా 7 మంది కార్మికుల పైన కుప్ప కూలిన 5వ అంతస్తు సెంట్రింగ్. కార్మికులకు తీవ్ర గాయాలు. హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు. చాలా కష్టం మీద కార్మికులను బయటకు తీసిన స్థానికులు.నిర్మాణం లో ఉన్న భవనం వద్ద స్లాబ్ కోసం సెంట్రింగ్ కొడుతున్న కార్మికులు. ఒక్కసారిగా కుప్ప కూలిన సెంట్రింగ్. ఎలాంటి జాగ్రత్త పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్న ఓ నిర్మాణ సంస్థ. కార్మికుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న నిర్మాణ సంస్థ. ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన మేయర్ లతా ప్రేమ్ గౌడ్. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శ.



## ఘనంగా మ్యథ్స్ డే..

శేరిలింగంపల్లి, జనవరి 9 (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎంతోమంది ఉన్నత పదవుల్లో ఉన్నారని,విద్యార్థులు మంచిగా చదువుకోని ఉన్నత శిఖరాలను అదరోహించాలని చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట ఉర్దూ మీడియం పాఠశాలలో మ్యథ్స్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శనను తిలకించారు.స్టాల్స్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో సాంకేతిక అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం

**పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, జనవరి 9 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయమని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.43 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ కొరటికల్ గ్రామాల మధ్య భిక్కేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్కు ప్రత్యేక పూజలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆత్మకూరు మండల పర్యటనలో భోజనం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆత్మకూర్ కొరటికల్ గ్రామాల మధ్య భిక్కేరు వాగు పై నిర్మించిన చెక్ డ్యాం వద్ద ప్రత్యేక పూజలు, చేసి (4.61 కోట్ల నిధులతో) ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్ శిలాఫలకన్ని అవిష్కరించారు. అనంతరం మొరిపిరాల గ్రామంలో (5 లక్షల నిధులతో) సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం మొరిపిరాల వయా కాల్వపల్లి సింగారం వరకు వరకూ బిటీ రోడ్డు (4.50 కోట్ల నిధులతో)శంకుస్థాపన చేశారు.సింగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత సీసీ రోడ్డు పనులకు (5 లక్షల నిధులతో)శంకుస్థాపన చేశారు.



# ఇస్నాపూర్ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని మత్స్యకారుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, మత్స్యకారుల సొసైటీలో నూతన సభ్యత్వానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ మత్స్యకార సహకార సంఘం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ చెరువుల పరిధిలోగల మత్స్యకార సహకార సంఘంలో నూతన సభ్యత్వం అందించడం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పరిధిలోని పెద్ద చెరువు చేప పిల్లల పెంపకానికి అనువుగా లేదని సంబంధిత కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నివేదిక ఇవ్వడం మూలంగా, చేప పిల్లలు పంపిణీ చేయడం లేదని మత్స్యశాఖ జిల్లా అధికారి నరసింహారావు ఎమ్మెల్యే జిఎంఆర్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. చేపల పెంపకం పైన పూర్తిగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు ఆర్థికంగా నష్టపోతారని, పెద్ద చెరువు కాలుష్యంపై సమగ్ర నివేదిక అందించాలని పిసిబి అధికారి



గీతను ఆదేశించారు. పెద్ద చెరువుకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సభ్యత్వం అందించాలని అధికారులను ఆదేశించారు. పిసిబి నివేదిక అనంతరం పెద్ద చెరువు పరిధిలోని పరిశ్రమల ద్వారా మత్స్యకారులందరికీ ప్రతి ఏటా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రామచంద్రాపురం రాయసముద్రం చెరువు పరిధిలోని మత్స్యకార సహకార సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డి ఈ రామ స్వామి, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాఘవేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, సలహాదారులు పెంటయ్య, నర్సింలు, రవీందర్, రామచంద్రాపురం ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీశైలం, రాములు, వెంకట్, గాంధీ శ్రీను, పెద్ద రాజు, టెంట్ హౌస్ శ్రీను, ఉమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో నే సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాం

**విద్య వాలంటరీకి సాలరీ అందించిన దొంతిరి హరి శంకర్ రెడ్డి..!**

వాయిస్ టుడే న్యూస్, జనవరి 09 మేడిపల్లి : ఇక్కుర్తి గ్రామ అభివృద్ధి ప్రధాత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, తమ స్వగ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచి విద్యా రంగాన్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యా అందించడానికి 10వ తరగతి విద్యార్థులచె ముచ్చటిస్తూ, చక్కగా చదువుకోవాలని మీకు అవసరమైన అన్నిరకాల వసతులు సమాకురుస్తానని, 10వ తరగతి లో మంచి గ్రేడ్ తెచ్చుకొని ఉపాధ్యయులకు, తల్లితండ్రులకు, ఊరికి మంచిపేరు తేవాలని తెలిపారు.ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ, విద్యవాలంటరిలను కొనసాగిస్తానని తన పుట్టిన ఊరి ఋణం తీర్చుకోవడానికి నాకు ఒక గొప్ప అవకాశంగా భవిస్తున్నని తెలిపారు..అదే విధంగా పాఠశాలలో విద్యా వాలంటీర్ కు సాలరీని ప్రధానోపాధ్యాయులు సమక్షంలో అందించారు.అనంతరం గ్రామ వాస్తవ్యులు కోరుటూరి బాలరాజు అనారోగ్యం తో బాధపడటంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచార్యులు,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి డివిజన్ అధ్యక్షుల నియామకం

ఎల్బీనగర్ జనవరి 9 (వాయిస్ టుడే ) రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి డివిజన్ అధ్యక్షులను ఎన్నికల అధికారి మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రర్ జి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి సమక్షంలో గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు. నాగోల్ డివిజన్ అధ్యక్షుడుగా ఫంగ శ్రీకాంత్, మనసురాబాద్ అధ్యక్షుడిగా ఎం హరీష్ రెడ్డి, హయత్ నగర్ అధ్యక్షుడిగా గంగాని శ్రీనివాస్, హస్తినాపురం అధ్యక్షుడిగా ఎరుకల మల్లేష్ గౌడ్, చంపాపేట్ అధ్యక్షుడిగా పోరెడ్డి రవీందర్ రెడ్డి, కొత్తపేట అధ్యక్షుడిగా మంచి రాజేష్ కుమార్, చైతన్యపురి అధ్యక్షుడిగా నవీన్ యాదవ్, గడ్డి అన్నారం అధ్యక్షుడిగా దాసరి జయప్రకాష్, మియాపూర్ అధ్యక్షుడిగా ఆకుల లక్ష్మణ్, హాఫీజ్ పేట అధ్యక్షుడిగా జితేందర్, గచ్చిబౌలి అధ్యక్షుడిగా శివకుమార్ కింగ్, వివి నగర్ డివిజన్ అధ్యక్షుడిగా డాక్టర్ వంశీ రెడ్డి, ఆల్విన్ కాలనీ అధ్యక్షుడిగా రమేష్, పాపి రెడ్డి నగర్ అధ్యక్షుడిగా బాలు యాదవ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడిగా కిషోర్ యాదవ్, చందానగర్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి లను నియమించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆయా డివిజన్ల నుండి 13 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.



## బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యురాలుగా పోరిడి కవితా రెడ్డి ఎన్నిక

ఎల్బీనగర్ జనవరి 9 (వాయిస్ టుడే ) రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు గా మనసురాబాద్ డివిజన్ కు చెందిన పోరెడ్డి కవితా రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కవిత రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి అర్బన్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు సామ రంగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అల్వాల దివ్యా

ఎల్ బి నగర్ జనవరి 9 (వాయిస్ టుడే) : కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అల్వాల దివ్యాను నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్భంగా దివ్యా మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పార్టీలో అనేక కార్యక్రమాలు చేసానని అన్నారు. నేను ఇప్పటి వరకు ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం పని చేశానని చెప్పారు. ముందు ముందు కూడా ఇలాగే పార్టీ కార్యక్రమాలను ముందుకు కొనసాగిస్తానని, పదవులు ఉన్నా లేకున్నా తను నిరంతరము పార్టీ కోసం పని చేస్తానని అన్నారు. తనకు పదవీ బాధ్యతలు పొందేలా కృషి చేసి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ సూర్యపేట్ జిల్లా మహిళా అధ్యక్షురాలు డా. కేతిరెడ్డి శకుంతల రెడ్డి, జిల్లా అధ్యక్షులు రమాకాంత్ రావు,ప్రసన్న పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో ఏదైనా సాధించగలం

## గీతం విద్యార్థులకు ఉద్బోధించిన స్పిక్ మాకే వ్యవస్థాపకుడు డాక్టర్ కిరణ్ సేథ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఏకాగ్రతతో సాధన చేస్తే ఎటువంటి లక్ష్యాలనైనా సులువుగా సాధించవచ్చునని, మనకు వారసత్వంగా సంక్రమించిన ఉచ్ఛ్వాస, నిశ్వాస పద్ధతులను రోజువారీ, అంతరాయం లేకుండా ఆచరించాలని స్పిక్ మాకే వ్యవస్థాపకుడు, ఐఐటీ ఢిల్లీ పూర్వ ఆచార్యుడు డాక్టర్ కిరణ్ సేథ్ గీతం విద్యార్థులకు ఉద్బోధించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'వారసత్వ ప్రతిధ్వనులు'పై గురువారం జ్ఞానోదయ ప్రసంగం చేశారు. ఆధునిక అభ్యాస, పరిశోధనా పద్ధతులను ఏకీకృతం చేస్తూ పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన జ్ఞాన సంపదను అర్థం చేసుకోవడం, విలువైనదిగా భావించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

పాశ్చాత్య పరిశోధనా పద్ధతుల పట్ల సమతుల్య దృక్పథం ప్రాముఖ్యతను వివరిస్తూ, మన దేశం ప్రపంచానికి అందించే లోతైన వారసత్వాన్ని కూడా గుర్తిస్తూనే, మనం పశ్చిమ దేశాలలోని ఉత్తమైన వాటిని నేర్చుకోవాలని డాక్టర్ కిరణ్ సేథ్ హితవు పలికారు. అనంత కుమార స్వామి జ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం పట్ల ప్రస్తుతం ప్రశంస లేకపోవడంపై విచారం వెలిబుచ్చారు. మన వారసత్వం యొక్క ఔచిత్యాన్ని గురించి ఆలోచించడానికి విద్యార్థులు సమయాన్ని కేటాయించాలని, సాంస్కృతిక మూలాల నుంచి విడిపోవడానికి దారితీసే ఆచారాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న ఈ ప్రపంచంలో, డాక్టర్ సేథ్ ఏకాగ్రత, బుద్ధిని పెంపొందించడానికి ఆచరణాత్మక శ్వాస వ్యాయామాలను (ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు) సాధన చేయించారు. ఏకాగ్రత సాధనను రోజువారీ ఆచరించే సరళమైన. ప్రభావవంతమైన పద్ధతి అని, నాసికపై దృష్టిని కేంద్రీకరించి యాభై సార్లు గాలిని నెమ్మదిగా పీల్చి, కొద్ది విరామం తరువాత వదలాలని, అలాగే వాయు నాళం ద్వారా నాభి వరకు శ్వాసను పీల్చి, కొద్దిసేపు ఆపి నెమ్మదిగా వదలాలని, చివరగా ఏకగ్రతను రెండు కనుబొమల ఉంచి యాభై సార్లు శ్వాస నెమ్మదిగా, పూర్తి చేతనతో తీసుకుని వదలాలని సూచించారు. ఇలా క్రమం తప్పకుండా చేస్తే, ఏకాగ్రత, స్థిరత్వం పెరిగి అనుకున్నది ఏదైనా సాధించగలని డాక్టర్ కిరణ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

కళల ద్వారా లోతుగా ప్రభావితమైన ఐన్ స్టీన్, స్వామి వివేకానంద, రామానుజం వంటి విజయవంతమైన వ్యక్తుల ఉదాహరణలను ఉటంకిస్తూ, డాక్టర్ సేథ్ శాస్త్రీయ సంగీతం, అభిజ్ఞా వికాసం మధ్య సమాంతరాలను కూడా చూపించారు. ఈ శ్వాస అభ్యాసాన్ని దేశంలోని ప్రతి విద్యార్థి వద్దకు ఓ ఉద్యమంలా తీసుకెళ్లాలని సూచించారు. శాస్త్రీయ సంగీతం, నృత్యంలో విరివిగా పాల్గొనాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. స్పిక్ మాకే ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం హైదరాబాద్, బంజారాహిల్స్ లోని సప్తపర్ణిలో సాయంత్రం 4 నుంచి 6 వరకు జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని, అలాగే ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు కూడా పేర్లు నమోదు చేయించుకోవాలని డాక్టర్ కిరణ్ సలహా ఇచ్చారు. తొలుత, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీ.ఆర్. శాస్త్రి తదితరులు డాక్టర్ కిరణ్ సేథ్ ను స్వాగతించి, సత్కరించారు.

**ఆకట్టుకున్న తోలుబొమ్మలాట**

స్పిక్ మాకే సౌజన్యంతో గురువారం నిర్వహించిన 'లెదర్ పప్పెట్రీ థియేటర్' (తోలు బొమ్మలాట) గీతం విద్యార్థులను విశేషంగా ఆకర్షించి, వారిలో నూతనోత్తేజాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్, సత్యసాయి జిల్లా, నిమ్మలకుంటకు చెందిన సింధే హనుమంతరావు నేతృత్వంలోని కళాకారుల బృందం ఈ సాంప్రదాయ ప్రదర్శనను గణేశుని ప్రార్థనతో ఆరంభించి, రామాయణంలోని సుందరకాండను ప్రదర్శించింది. ఈ ఆకర్షణీయమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## ఎవరూ లేని తల్లికి అంతక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన పృథ్వీరాజు



పటాన్చెరు మండలం బానూర్ గ్రామానికి సమీపంలో ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు సుమారు(80సం) బస్టాండ్ వద్ద తిరుగుతూ కనిపించారు. వృద్ధురాలు(అమ్మ) రోడ్డు సమీపంలో పడుకున్నప్పుడు కాలి మీద గుర్తు తెలియని టూ వీలర్ వాహనం వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయం అయ్యింది. ఎటువంటి వైద్యం అందకుండానే చాల రోజులు జీవించింది. జంగయ్య అనే గ్రామస్థుడు మానవతా హృదయంతో ముందుకు వచ్చి, అమ్మను పటాన్చెరు ఇంద్రేశం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆమెకు వైద్య చికిత్స అందించి, కావాల్సిన అన్ని సౌకర్యాలు అందించారు. ఆరు నెలల పాటు అమ్మ (వృద్ధురాలు) ఆశ్రమంలో ఆరోగ్య సంరక్షణతో బతికారు. అకస్మాత్తుగా ఈ రోజు ఉదయం అమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన %వీణ=% ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువకులు %వీణ=% ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, జంగయ్య, వాసు, పుల్లారెడ్డి, అశోక్ కలిసి మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. %వీణ=% ఫౌండేషన్ సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తూ, సేవా భావాన్ని ప్రోత్సహిస్తోంది. మానవత్వం మరియు బాధ్యతతో నిండిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరినీ సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రేరేపిస్తుంది.



## ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. మొదటగా ఆత్మకూర్ మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకూ చాలా ఏళ్ల సహకారం చేయడం కోసం డబుల్ రోడ్డు (1.75 కోట్ల నిధులతో) శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత గోదావరి జలాలతో ఆత్మకూర్ వీర్ల చెరువు నిడటం తో చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆత్మకూర్ ప్రైమరీ స్కూల్ దగ్గర అంగన్వాడి భవనం (12 లక్షల నిధులతో)శంకుస్థాపన చేసి విద్యార్థుల తో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది, విద్య ఎలా నేర్పుతున్నారో అడిగి తెలుసుకున్నారు మంచిగా చదువుకొని తల్లి తండ్రులకు మంచి పేరుతేవాలన్నారు.పాఠశాలలో,వికలాంగులుగా పాఠశాల, అంగన్వాడీని సందర్శించారు.ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.



## ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రోజున బొమ్మల రామారావు లోని మండల తహసిల్దార్ కార్యాలయన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. కుల , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా త్వరగా ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెండింగులో లేకుండా పరిష్కరించాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియరెన్స్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.రెవెన్యూ అధికారులతో పాటు ఆపరేటర్లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి,వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. మండలం కార్యాలయంలో వున్న మ్యాప్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ప్రజలకు నాణ్యతమైన వైద్యం అందించేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం బొమ్మల రామారం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు.ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి , ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఏ ఏ పేషెంట్లు వస్తున్నారని కలెక్టర్ అడగగా, జలుబు, దగ్గు వచ్చిన వారు వస్తున్నారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు .మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు.మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు . ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. గర్భిణీలు డెలివరీ కోసం ప్రైవేట్ హాస్పటల్ కు ఎందుకు వెళ్తున్నారని పేషెంట్ కుటుంబ సభ్యుల కు కలెక్టర్ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు .ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఉన్నవార్డు లను కలెక్టర్ పరిశీలించారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుమలత ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్తా

### గంగులి అంజలి యాదవ్



మేడ్చల్ :జనవరి 9(వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబకు, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావుకు హృదయ పూర్వక ధన్యవాదాలు గంగులి అంజలి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గంగులి అంజలి యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఇదే స్థాయిలో తాము కష్టపడి చేస్తామని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్తూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.

## ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ సంక్రాంతి ముగ్గుల పోటీలను వీక్షించిన జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్



కూకట్‌పల్లి., జనవరి 9(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ సిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయ్ అసోసియేషన్ సభ్యులు ఎమ్. వరలక్ష్మి, ఎన్ . సులక్షణ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు 114 డివిజన్ బీజేపి కంటెస్టెడ్ కార్పొరేట్ ప్రియతం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముత్యాల ముగ్గులను వీక్షించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి,సాంప్రదాయాలైన ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలను మరియు భావితరాల బాలికలను ప్రోత్సహిస్తు బహుమతులను అందజేస్తున్న కమిటీ సభ్యులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలబోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నాం

### పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 9(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి



బస్తీ, కాలనీలలో అవసరమైన డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్ల పనుల అభివృద్ధికి అన్ని విధాలు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ ఎస్టేట్స్ లో రూ.28 లక్షల అంచనా వ్యయంతో, సాయి నగర్ దర్గా లో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులు ప్రజలతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, విద్యా సాగర్ రెడ్డి, ఎస్వియన్ రాజు, రవి శంకర్ నాయక్, కాలే బసవరాజు, తిరుపతి యాదవ్, బుడుగు తిరుపతి రెడ్డి, మంగళరాపు తిరుపతి, దీపక్ కచ్చావా, విజయ్ శర్మ, జనార్దన్, శివ రాజు, దాసరి కృష్ణ, రేవతి, రమాకాంత్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు... వేల గొంతులు'ను విజయవంతం చేయాలి

## గాయకులు ఏపూరి సోమన్న, ఎన్.వై అశోక్

సికింద్రాబాద్, జనవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి) ఫిబ్రవరి 7 తారీఖున నిర్వహించే లక్షడప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా మాదిగ, మాదిగ ఉపకు లాలు తరలి రావాలని వక్తలు పిలుపునిచ్చారు. మాదిగల హక్కుల అభివృద్ధి ఐక్యత జేఏసీ సనత్ నగర్ నియోజకవర్గం అధ్వర్యంలో బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బోలక్పూర్ ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూని టీహాల్లో అసోసియేషన్ సభ్యుల సారథ్యంలో సన్నాహాక సమావేశం తో పాటు జేఏసీ ఆత్మీయ కలయిక సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఏసూరి మహేష్, పుల్లూరి మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వై అశోక్, ఎమ్మార్పీఎస్ సనత్నగర్ ఇన్చార్జ్ నర్సింహ, కే.ఎం క్రిష్ణ, రాగటి సత్యం, డాక్టర్ శివకుమార్ లాల్, ఎస్.ఆర్ మల్లేష్, ఎస్.రాజు, తదితరులు మాట్లాడారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా దళితుల్లోని 59 కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. కోర్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కులసంఘాలు, యావత్తు సమాజం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినా కొంత మంది స్వార్ధ పరశక్తులు అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. అంతకు ముందు గాయకులు ఏపూరి సోమన్న, ఎన్.వై అశోక్ అలపించిన పాటలు సభికులను ఉర్రూతలూగించాయి. ప్రతి ఇంటి మాదిగ బిడ్డ ఇంటికొక డప్పు పాల్గొనాలని. ఇంట్లో ఉన్న మాదిగ బయటికి కదలిరా మాదిగ అని నినాదాన్ని బలంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ కుర్మా లక్ష్మీపతి, రాంబాబు, బొడ్డు మహేష్, కుర్మ మహేందర్, దేవేందర్, విజయ్ శంకర్, మాచర్ల ప్రభాకర్, శంకర్, రవి, రాపాక అశోక్, పి. చంద్రశేఖర్, వందలాది మాదిగ బిడ్డలు స్థానికులు హాజరయ్యారు.





## సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### నగర మేయర్ విజయలక్ష్మి

సికింద్రాబాద్, జనవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): బౌద్ధ నగర్ డివిజన్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని నగర మేయర్ విజయలక్ష్మి స్థానికులకు హామీ ఇచ్చారు. శుక్రవారం రోజు సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్లో నగర మేయర్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పర్యటించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి లోని వివిధ శాఖల అధికారులు పాల్గొని డివిజన్లో ఉన్న సమస్యలను స్థానికుల నుండి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ ఆదం. సృజన్ కుమార్, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ అనిల్, బ్రహ్మాజీ, అమర్నాథ్ గౌడ్, రాజు సాగర్, అభిషేక్, కిషోర్, రవి కుమార్, చక్రధర్, వైదుద్దీన్, చలం, షకిల్ ఖాన్, బబ్లు, కార్తీక్, తుమ్మరాజు, హలీం, హుస్సేన్, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు



కరీంనగర్ జనవరి 09(వాయిస్ టుడే)చెన్నైలో శుక్రవారం నుండి జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇందులో శాతవాహన యూనివర్సిటీ నుండి బాలికల విభాగంలో రెండవ స్థానంలో శ్రీనిజ నాలుగవ స్థానంలో స్వాతి , బాలుర విభాగంలో రెండవ స్థానంలో నితిన్ ఐదవ స్థానంలో ఆర్ అరుణ్ జేఎన్టీయూ నుండి వరుణ్ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య ,అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ తెలిపారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కోచ్ లు సృజన్ అనూష్ అభిరామ్ రేవిక్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు అభినందనలు తెలిపారు.



## డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలి: ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి జనవరి 9 : 18 సంవత్సరాలు నుండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్టు లు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన 32 మందికి లేర్నింగ్ లైసెన్స్ ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు.



## సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం.. పెప్సీ క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, జనవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): సంఘటితంగా ఉండటం ద్వారా కుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాల ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో గురువారం పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పెప్సీ) క్యాలెండర్ ను కోదండరాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ తో కల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన ద్వారా అన్ని వర్గాల నిష్పత్తి స్పష్టతకు వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు. పెరిక కులస్తుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కులగణన ద్వారా అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన వ్యవహారం ఆషామాషీ కాదని పెప్సీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకు పూనుకున్నారని అన్నారు. మేమెంత ఉన్నామన్నది మాకు ఇప్పటికీ తెలువక, తమకు దామాషా ప్రకారం రావాల్సిన పదవులు, హక్కులు ఇప్పటికీ లభించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల వసతి గృహం వ్యవస్థపాక సభ్యులు, ఏడ్మా నర్సింగ రావు, పెప్సీ నాయకులు గుమ్మళ్ళ మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అకా రాధాకృష్ణ, బేదుద వెంకటయ్య, శ్రీరామ్ వీరయ్య, మేడిశెట్టి శ్రీనివాస్ రావు, బోళ్ల వీర ప్రతాప్, రాందేని చంద్రమౌళి, శ్రీరామ్ సత్యనారాయణ, బండి శ్రీకాంత్, అచ్చ పరమేశ్వర్, బగ్గని జనార్ధన్, ముద్దసాని శ్రీనివాస్ తదితరులు, పెప్సీ,పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## బదిలీ పై వెళ్లిన మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 9: బోయినపల్లి మండల విద్యాధికారిగా ఏడు సంవత్సరములు పనిచేసి బదిలీపై కరీంనగర్ జిల్లా చొప్పదండికి వెళ్లినటువంటి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ కు ఈరోజు మండల కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ ఒక సమాజం అభివృద్ధిని కొలుచుటకు ఆ ప్రాంతంలోని విద్య మరియు వైద్య కారకాలను సూచికగా తీసుకుంటారని ఆ విషయంలో



బోయినపల్లి మండలం గత ఏడు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాలు 100% రావడం గొప్ప విషయమని అన్నారు.అదేవిధంగా పాఠశాలభౌతిక వనరులు వివిధ కార్యక్రమాల ద్వారా చక్కగా అమలు చేయడంలో విద్యార్థికారి శ్రీనివాస్ దీక్షిత్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ఈ మండలంలో ఏడు సంవత్సరములు విద్యార్థిగారిగా చేసిన కాలం సంతృప్తికరంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కొనసాగింపుగా విద్యా అభ్యసన ఫలితాలు పెంచే దిశగా ఉపాధ్యాయులు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. తదనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంఘ బాధ్యులు మండల వనరుల సిబ్బంది, బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారిని గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బొలగం శ్రీనివాస్, ఉషారాణి, గసగంటి శ్రీనివాస్ జగన్మోహన్, శ్రీనివాసరావు సత్యనారాయణ గారు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 9 : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందరూ అందజేశారు. సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, కౌమార దశలో పిల్లల ఎదుగుదల మరియు హిమోగ్లోబిన్ లోపం వల్ల పిల్లలలో వచ్చే సమస్యలు ఇతర ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శశికుమార్, హేమలత ఏఎన్ఎం ఉషా దేవి, టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులుగా ఉపేందర్ ఎన్నిక

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 9 : బోయిన్పల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని ఆర్ఎంపీభవన్లో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అక్కనపల్లి ఉపేందర్. ఉపాధ్యక్షులుగా పొత్తూరి సుభాష్, ఇల్లందుల రాజు, గడ్డం వినయ్ కుమార్



,ప్రధాన కార్యదర్శిగా గుడిసె ప్రసాద్, కార్యదర్శులుగా జనగం శ్రీధర్, కన్నం సాగర్, సంయుక్త కార్యదర్శులుగా కవ్వం పల్లి నాగరాజు, అక్కనపల్లి మహేష్, పర్లపెల్లి మధు, ప్రచార కార్యదర్శులుగా రోమాల మహేష్, కట్కూరి ఆంజనేయులు ,కార్యవర్గ సభ్యులుగా మ్యాక మల్లయ్య అలువాల అంజయ్య ,అక్కన్నపల్లి పరశు రాములను ఎన్నుకున్నారు.



## బన్సీలాల్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అరెస్ట్

సికింద్రాబాద్, జనవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ భవన్ కు బయలుదేరుతున్న సమయంలో కేటీఆర్ పార్టీ భవన్ నుండి ఏసిపి ఆఫీసుకు తరలిస్తున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జబ్బర్ కాంప్లెక్స్ వద్ద సమీకరణ అవుతున్న బిఆర్ఎస్ స్థానిక పార్టీ శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకుడు కుర్మ లక్ష్మీపతి, ఫయీమ్, వెంకటేష్ యాదవ్, రమేష్, శ్రీనివాస్, అన్నయ్య బాబు, ఏసూరి శ్రీనివాస్, యాదగిరి, బాలరాజు, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## కలుషిత నీరు సమస్య పరిష్కారానికై అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్, జనవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): త్రాగు నీరు కలుషితం అవుతుందని నామాలగుండు స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ సమలహేమ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ శుక్రవారం రోజు అధికారులతో కలిసి వాటర్ లైన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్థానికులతో కలిసి మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలుషిత నీటి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.





## శతాధిక వృద్ధుడు రావుల లక్ష్మయ్య ఇకలేరు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 09: వరంగల్ నగరం లో 42,వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన రావుల లక్ష్మయ్య (110) ఇకలేరు.. లక్ష్మయ్య గత కొంత కాలంగా అస్వస్థతకు గురి అయ్యారు. కరోనా వైరస్ పై పోరాడి విజయం సాధించిన లక్ష్మయ్య తన భూమి కబ్జా అవుతుందనే మానసిక వేదనకు గురి అయి మరణించారు.

ఆర్ కటిక కులానికి చెందిన లక్ష్మయ్యకు ఐదుగురు కూతుర్లు ఉండగా భార్య 2021 లో మృతి చెందింది. తన భూమిలో వ్యవసాయం చేస్తూ ఎలాంటి దురాల వాట్లు లేకుండా పలువురికి ఆదర్శంగా అయన ఉండేవాడు. ప్రతీ రోజు పూజా మందిరంలో కూర్చొని ప్రాణాయామం చేసుకునేవారు. ఆలన్ని జీవన శైలే లక్ష్మయ్యను వందేళ్లు బ్రతికేలా చేశాయి. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో లక్ష్మయ్యనే గ్రాండ్ ఓల్డ్ మాన్ గా గుర్తింపు పొందారు. అయితే కొంత కాలంగా లక్ష్మయ్య ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటుండగా తన భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఆక్రమించారు.న్యాయ పరంగా గెలిచినా ఆక్రమణకు గురి అయిన భూమిని అయన స్వాధీనం చేసుకోలేకపోయారు. తన కూతుర్ల కోసం కాపాడుకున్న భూమిని కోల్పోతానేమో అనే మనోవేదనకు గురి అవుతూ.. గురువారం తన ఇంట్లోనే తుది శ్వాస వదిలారు. లక్ష్మయ్య మృతి తో కుటుంబంలో, బంధు వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

లక్ష్మయ్య మృతి పట్ల పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, ఆరెకటిక సంఘం అధ్యక్షులు జాతీయ నాయకులు రావుల బాలరాజు, రావుల నవీన్, ప్రవీణ్, రాజు, మహేష్, రాజు, గంగాదర్, నర్సోజీ, శ్రవణ్, సురేష్, రాజు, చిన్ని, గోగికార్ నాగరాజు తదితరులు లక్ష్మయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 10 జనవరి 2025



# జర్నలిస్ట్ చంద్రకర్ హంతకులను ఉరితీయాలి

**జర్నలిస్టుల రక్షణకు కఠిన చట్టాలు రూపొందించాలి**

**టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి**

కరీంనగర్ జనవరి 09(వాయిస్ టుడే): చత్తీగడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా బీజాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవీకంగా హత్య చేసిన హంతకులను వెంటనే ఉరితీయాలని కరీంనగర్ టియుడబ్ల్యూజేయు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం నగరంలోని గీత భవన్ చౌరస్తా తెలంగాణ చౌక్‌లో జర్నలిస్టులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ లు నిజాలను నిర్భయంగా రాస్తే విలేకరులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. జర్నలిస్టు రక్షణ కోసం కఠినమైన చట్టాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులపై కక్షపూరిత వ్యవహారం సరైన విధానం కాదని అన్నారు. 120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకే హత్య చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఎక్కడ జరిగిన జర్నలిస్టులు సంఘటితంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి పూలు సంపత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి యు.రవీందర్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు జె మారుతి స్వామి రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు మహేంద్ర చారి, కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎండి రఫీ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పూదరి వెంకటేష్,జగన్,ఎండి అలీముద్దీన్, వేణుగోపాలరావు, ప్రవీణ్ కుమార్,సహోదర్ రెడ్డి,సతీష్, యాకయ్య,బి.సతీష్,రమణ, సదానందం,శ్రీకాంత్,సలీం, అజీమ్, శేఖర్, అనిల్, సుధీర్, అంజి,రంజిత్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మన సంస్కృతి సాంప్రదాయాలను ముగ్గుల పోటీలు కాపాడతాయి

**– కార్పొరేటర్ మరుపల్ల రవి**

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 09: మన సంస్కృతి, సంప్రదాయలను ఆచారాలను కాపాడడానికి ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతయని నలభైవ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. గురువారం నాడు డివిజన్ లోని ముకుంద కాలనీలో ముకుంద కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భూక్య వినయ్ అధ్యక్షతన నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి ప్రధానాని కీ ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరైనారు. ఈ సందర్భంగా అయన కాలనీలో వివిధ రంగులతో రకరకాల సంక్రాంతి ముగ్గులు వేయడం తో కాలనీ అంత పండుగ వాతావరణ కనిపిస్తుందనీ అన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందని వారు మళ్లీ పట్టుదలతో రాబోవు పోటీల్లో రాణించడానికి ప్రయత్నించాలన్నారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి ఎం. సాహితీ, ద్వితీయ బహుమతి జి లావణ్య, తృతీయ బహుమతి ఏ. స్రవంతి, కన్సోలేషన్ ప్రైజ్ లు కె. రాధిక, సోనికాదేవి, ఎం. రజిత,ఏ.మౌనిక,పీ.స్వప్నలు విజేత లుగా నిలిచారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కరుణ, పావనీ టీచర్ లు వ్యవహరించినారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి కార్పొరేటర్ మరుపల్ల రవి చేతులమీదుగా షీల్డ్లను అందజేశారు. ఇ కార్యక్రమంలో ముకుంద కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భూక్య వినయ్ ప్రధాన కార్యదర్శి ఉల్లి కవిత, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్. పి హిమబిందు, కరుణ, పావని,మరుపల్ల గౌతం, శ్రవణ్, ప్రశాంత్ లు, ఉన్నారు.



# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 09: రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో గురువారం నాడు రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలను రూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75% నుండి 80% డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలి: ఎస్.ఎఫ్.ఐ

**యుజిసి మార్గదర్శకాలు ఫెదరలిజానికి ముప్పు**

**యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం**

**ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 09 : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ఉపాధ్యాయులు మరియు అకడమిక్ సిబ్బంది నియామకం మరియు ప్రమోషన్ కోసం కనీస అర్హతలు మరియు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నాడు సాకరాశికుంట జంక్షన్ వద్ద నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెదరలిజాన్ని దెబ్బతీస్తుందని

అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు మరియు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని, ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందనీ, మరియు విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుందనీ, ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం మరియు రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100% వెయిటేజీని ఇస్తుంది మరియు అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు మరియు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు. . ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్ల సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నా నాయకులు ఇర్ఫాన్, బురహాన్, రహేల్, వినయ్, రంజిత్, ఉదయ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం






వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 09: తెలంగాణ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( టస్మా ) కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని మేకల వెంకటేశం గార్డెన్లో బుధవారం నాడు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు.

కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ రాష్ట్ర కార్యవర్గము లో వరంగల్ జిల్లా నుండి WADUPSA ట్రస్మా (తెలంగాణ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రటరీ గా యన్. వెంకటేశ్వరరావు (బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆడెపు శ్యామ్ (సాంబమూర్తి) ( వందన హై స్కూల్ ), రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోడం శ్రీధర్ ( న్యూ కౌటిల్యాస్ SA హై స్కూల్ ) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా టీ . జ్ఞానేశ్వర్ సింగ్ (లిటిల్ బర్డ్స్ హై స్కూల్ ), రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పి.చక్రపాణి (బాలజ్యోతి హై స్కూల్ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కమిటీ మెంబర్స్ గా వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ ఏ. వీరస్వామి (ఏ వి ఎస్ స్కూల్ ) జనరల్ సెక్రెటరీ బిల్లా రవి (సాహితీ హై స్కూల్ )ఏ . సతీష్ కుమార్ (భారతీయ విద్యా మందిర్), ఏ . వెంకటేశ్వర్లు (నాగార్జున హై స్కూల్ ), సంఘ వెంకట్రాజం (స్కాలర్స్ హై స్కూల్ ), N. కిరణ్ కుమార్ (విజ్ఞాన్ నేషనల్ హై స్కూల్ )యం . రాజు (రిషి హై స్కూల్ ) కమిటీ సభ్యులుగా ఎన్నిక కా వడం జరిగింది, ఈ రాష్ట్ర కార్యవర్గంలో ఈ అవకాశం కల్పించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, జనరల్ సెక్రెటరీ ఎన్.రమణారావు, కోశాధికారి జయసింహ గౌడ్ గార్లకు మరియు ఎన్.ఐ.ఎస్. ఏ,వైస్ ప్రెసిడెంట్ డా జె.ఎస్ పరంజ్యోతి కి, వరంగల్ జిల్లా WADUPSA కార్యవర్గమునకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది . ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఖిలా వరంగల్ జోన్ అధ్యక్షులు ముక్కెర రవి, వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, చందర్ బాబు, వడిచెర్ల ప్రసాద్, రమేష్ భాస్కర్,సురేష్, పవన్, శ్రీనుబాబు, వేణుగోపాల్, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది. జిల్లాలో గాని రాష్ట్రంలో గాని ఉన్న బడ్జెట్ పాఠశాల సమస్యలను తమ వంతు కృషి ఎల్లవేళలా చేస్తామని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.



# మెడికల్ మాఫియాను అరికట్టాలి

ఖమ్మం, జనవరి 9 ( వాయిస్ టుడే ) జిల్లాలో మెడికల్ మాఫియాను అరికట్టాలని, నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డ్రగ్ అధికారికి ప్రగశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వి రాకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందకపోవడంతో తప్పని పరిస్థితులలో పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలోనూ ఆశ్రయిస్తున్నారు, దీన్ని ఆసరా చేసుకుని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఫీజులను వసూలు చేసి పేదలను దోసుకుంటున్నారు ప్రైవేట్ హాస్పిటల్స్ తో సంబంధం పెట్టుకున్న మెడికల్ షాపులలో అధికంగా వసూల్ చేసి బిల్లును కూడా ఇవ్వకుండా దోసుకుంటున్న ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు మరింత పేదలుగా మారుతున్నారు. పేదల ఆదాయంలో ఎక్కువ మొత్తం వైద్యానికే చెల్లిస్తూ నష్టపోతున్నారు. కావున ప్రభుత్వ హాస్పిటల్స్ లో సమస్యలను పరిష్కరించి హాస్పిటల్స్ బలోపేతం చేయాలి– ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలని. ప్రైవేట్ మెడికల్ షాప్ లపై అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల జోరుగా డ్రగ్స్ దందా కొనసాగుతోందన్నారు. కొన్ని మెడికల్ షాపులలో ఫార్మాసిస్ట్ ఉండడం లేదని, అనుభవం లేని టెన్త్ ఇంటర్మీడియట్ చదివేనా వారితో మందులను విక్రయిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులను విక్రయిస్తున్నారన్నారు. నిబంధనలు పాటించకుండా, ఎక్కువ ధరకు మందులను విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ పివైఎల్ నగర కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తొలి ఏడాది 11 వేలకుపైగా ఉపాధ్యాయుల భర్తీ

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జనవరి 9 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు. డైట్



కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు.

డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు.

ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల



నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.